**విజయవాడ నగర పోలీస్ కమీషనర్  కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.14.12.2018.**

**మర్యాద పూర్వకంగా పోలీస్ కమీషనర్ గారిని కలిసిన 8వ ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్.సి.సి తరుపున నవ సైనిక్ క్యాంప్ మరియు రిపబ్లిక్‌డేలో పాల్గోన 8 మంది విద్యార్థులు**

విజయవాడ నగరంలోని ఆంధ్రలయోలా కళాశాల తరుపున-3, సిద్ధార్థా కళాశాల తరుపున-2, మేరిస్టెల్లా కళాశాల తరుపున-3 విద్యార్థులు ఆలిండియ నవ సైనిక్ క్యాంప్ కర్నాటక, కార్‌వార్‌లో మరియు రిపబ్లిక్ డే క్యాంప్ డిల్లీలో 8వ ఆంధ్ర నావెల్ యూనిట్ ఎన్.సి.సి తరుపున 8 మంది విద్యార్థులు పాల్గోనడం జరిగింది.

ఈ సందర్భంగా విజయవాడ పోలీస్ కమీషనర్ కార్యాలయంలో ది.14.12.2018న ఎనిమిది మంది విద్యార్థులు పోలీస్ కమీషనర్ గారిని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

విజయవాడ నగర పోలీస్ కమీషనర్ శ్రీ ద్వారకా తిరుమలరావు ఐపిఎస్ గారు వారిని అభినందించడంతో పాటు కృషి, దీక్ష, పట్టుదలతో 8వ ఆంధ్ర న్యావల్ యూనిట్ తరుపున ఎనిమిది మంది విద్యార్థులు ఆలిండియా నవ సైనిక్ క్యాంప్ కర్నాటక మరియు రిపబ్లిక్ డే క్యాంప్ డిల్లీలో విజయవాడ తరుపున పాల్గోనడం గర్వించదగ్గ విషయమని ఇలాంటి విజయాలు మునుముందు ఎన్నో సాధించాలని, ఈ ఎనిమిది మందిలో ఇద్దరు మహిళలు ఉండటం ఎంతో గొప్పవిషయమని విజయవాడ నగర పోలీస్ కమీషనర్ అన్నారు.

ఈ కార్యక్రమంలో విజయవాడ క్రైమ్ డిసిపి శ్రీమతి బి.రాజకుమారి ఐపిఎస్, డిసిపిలు శ్రీ వెంకటప్పల నాయుడు ఐపిఎస్, శ్రీ డా॥గజరావు భూపాల్ ఐపిఎస్, స్పెషల్ బ్రాంచ్ ఏడిసిపి శ్రీ యల్.టి.చంద్రశేఖర్, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి శ్రీ రమేష్ బాబు మరియు కళాశాలలకు చెందిన 8వ ఆంధ్ర నావెల్ యూనిట్ కమాండెట్ కమైడింగ్ ఆఫీసర్ శ్రీ కె.పి.షేక్, సూపరిండెంట్ శ్రీ కొండయ్య, సీనియర్ అసిస్టెంట్ శ్రీ ఎస్.నాగేంద్రదేవి, శ్రీ ఆలం, శ్రీ బాలకృష్ణ గారు మరియు ఎనిమిది మంది విదార్థులు పాల్గొన్నారు.

--xx--